ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -42 పేజీలు - 05 వెల - 04/- ఆదివారం 1 ఫిబ్రవరి 2026

# పేదవాడి ఆశలు నెరవేర్చేనా..!



## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

**ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం**

**ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్**

**పన్ను మినహాయింపులపైనే అందరి చూపు**

**ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది**



న్యూఢిల్లీ, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది.మిగతా 2లో...

# చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు





**సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్**

**టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**


**అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన**

**తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు**

**అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు**

గుంటూరు, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసుమిగతా 2లో...




# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా



**కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా**

**వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు**

**సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్**

అమరావతి, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసంమిగతా 2లో...

## రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు

: నటుడు విజయ్



# రాష్ట్రానికి ప్రగతి కళ

**రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్**

**పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు**

**అందుకోసం 700 కోట్లు తగలేశారు**


**ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం**

**కుప్పం లో మండిపడ్డ సిఎం చంద్రబాబు**



చిత్తూరు, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి** ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. 2లో...

# మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం



**శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక**

**కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె**

**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

ముంబై,జనవరి31:

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారుమిగతా 2లో...



# కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

**పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం**

**తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

హైదరాబాద్, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణమిగతా 2లో...


# ముగిసిన జనజాతర

**గద్దెలు వీడిన అమ్మవార్లు**

**చిలకలగుట్ట చేరిన సమ్మక్క**

**జయజయధ్వానాలతో వీడ్కోలు**

**ఇళ్లకు పయనమైన భక్త జనం**



మేడారం, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజనమిగతా 2లో...

# చంద్రబాబు కుటుంబం విశాఖలో భూదోపిడి

**రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది: జగన్**

**అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్**

**జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ**



అమరావతి, **జనవరి 31, ఆంధ్ర ప్రగతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని

# పేదవాడి ఆశలు నెరవేర్చేనా

**(మొదటి పేజి తరువాయి)**
అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు

# చంద్రబాబు కుటుంబం విశాఖలో భూదోపిడి

**(మొదటి పేజి తరువాయి)**
ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హాలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.

ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

# ముగిసిన జనజాతర

**(మొదటి పేజి తరువాయి)**
సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల వనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం వనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు

**(మొదటి పేజి తరువాయి)** వాహనంలోకి ఎక్కించి తరలించారు.వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.అంబటి వ్యాఖ్యలను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, హోం మంత్రి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అంబటి వ్యాఖ్యలు 'దుర్మార్గం', 'నీచం' అని అభివర్ణిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబును దూషించిన మీడియా వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహం పెల్లు బుకింది. తెలుగు మహిళలు గుంటూరు నగరంలోని అంబటి రాంబాబు ఇంటి వద్దకు చేరుకుని నిరసనకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఆయన ఇంటి వద్దకు వైసీపీ శ్రేణులతో పాటు రౌడీషీటర్లు చేరుకున్నారు. వారు తెలుగు మహిళల వెంటపడి తరిమికొట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి ఇంటి వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు వారి ని అక్కడ అడ్డుకున్నారు. ఇంటి వద్ద నడిరోడ్డుపై మరోసారి రెచ్చిపోయిన అంబటి.. అక్కడే మీడియాతో మాట్లాడుతూ, మరోసారి చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడారు. "చంద్రబాబును నేను తిట్టలేదు. నన్ను చంపడానికి కర్రలు, రాడ్లతో టీడీపీ కార్యకర్తలు, మహిళలు రావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో క్షణికావేశంలో అలా మాట్లాడా ల్సి వచ్చింది. నన్ను తిడుతున్న మహిళలను నేను కూడా ఒక మనిషిగా తిట్టకూడదా? చంద్రబాబుకు, లోకేశ్‌కు, ఆయన నడిపిస్తున్న రెడ్ బుక్‌కు నా ఇంట్లో కుక్క కూడా భయపడదు. దమ్ముంటే అరెస్టు చేసుకోండి. అరెస్టుకు సిద్ధంగా ఉన్నా... బెయిల్ కూడా తీసుకోను... జైల్లో ఉంటా... నీ సంగతి తెలుస్తా.. ఐ డోంట్ కేర్... నేను పారిపోను. ఇంట్లోనే ఉంటా... ఇది తెగింపు కాదు పిల్లిని కట్టేసి కొడితే పులిలా మారుతుంది. ప్రస్తుతం నేను కూడా అలానే..." అంటూ తనను పులిలా అభివర్ణించుకున్నారు..

**అంబటి రాంబాబుకు జగన్ ఫోన్**
**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం**

అంబటి రాంబాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేశారు. టీడీపీ దాడికి గురైన అంబటిని పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. రాష్ట్రం జంగిల్‌రాజ్‌గా మారిపోయిందన్నారు. చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దుర్మార్గాలు రోజురోజుకూ పెరిగిపోయాయన్న వైఎస్ జగన్.. ఉద్దేశపూర్వకంగానే హత్యాయత్నం, దాడులకు దిగారన్నారు. ప్రజలన్నీ చూస్తున్నారు. ఈ అరాచకపాలనను ప్రజలు సహించబోరు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించారు. అంబటికి పార్టీ మొత్తం అండగా ఉంటుంది' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అంబటిపై టీడీపీ గూండాల హత్యాయత్నాన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. లడ్డూ విషయంలో సిట్ ల్యాబ్ రిపోర్టుల ఫలితాలతో అడ్డంగా దొరికిపోవడంతో బాబు హింసను రాజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. దాంట్లో భాగంగానే వరుస దాడులు జరుగుతున్నాయన్న వైఎస్సార్‌సీపీ.. పథకం ప్రకారమే అంబటిపై హత్యాయత్నం చేశారని పేర్కొంది. అంబటిపై హత్యాయత్నాన్ని కేంద్ర హాళంశాఖ దృష్టికి వైఎస్సార్‌సీపీ తీసుకెళ్లనుంది. కేంద్ర హోంశాఖకు వైవీ సుబ్బారెడ్డి లేఖ రాయనున్నారు.

# కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

**(మొదటి పేజి తరువాయి)**
సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

# రాష్ట్రానికి ప్రగతి కళ

**(మొదటి పేజి తరువాయి)**
కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా



రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు: నటుడు విజయ్

తాను నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల ఆలస్యం కావడంపై నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్లే తన సినిమాను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన కారణంగా నిర్మాతకు నష్టం జరుగుతోందని అన్నారు.

తన నిర్మాతల గురించి ఆలోచిస్తే బాధగా ఉందని అన్నారు. రాజకీయ రంగంలోకి వచ్చేటప్పుడు వీటన్నింటికి సిద్ధపడ్డానని ఆయన పేర్కొన్నారు. తన సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించానని అన్నారు.వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కావాల్సింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలికంగా స్టే విధించగా, నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, మద్రాస్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈ నెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన డివిజన్ బెంచ్, దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా

**(మొదటి పేజి తరువాయి)**
లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్‌ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

# మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

**(మొదటి పేజి తరువాయి)**
. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# డాక్టరేట్ పొందిన రావుస్ జూనియర్ కళాశాల అధ్యాపకుడు ఎర్ర మద్దిలేటి.



**ఆంధ్ర ప్రగతి ప్రగతి నంద్యాల జనవరి 31:** రావుస్ జూనియర్ కళాశాల తెలుగు ఆచార్య చిలకల బాలరాజు వా/శీ చిలకల ఎర్ర మద్దిలేటి బిల్లాలాపురం గ్రామం నివాసి కి ద్రావిడ్ యూనివర్సిటీ కుప్పం వారు పీహెచ్డీ డాక్టరేట్ అవార్డును నిన్న ప్రకటించడం జరిగినది. ద్రావిడ్ యూనివర్సిటీ ఆచార్య చిన్న రెడ్డయ్య,ఆధ్వర్యంలో"హరికిషన్ బాల సాహిత్యము--సమగ్ర పరిశీలన"అనే అంశము పైన పరిశోధన చేసినందుకుగాను అవార్డును ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రొద్దా సుంకయ్య తోటి అధ్యాప కుడు అయినా బాలరాజు ని సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశోధనల వైపు ఆసక్తి చూపాలని వివిధ అంశాల పైన పరిశీలన చేసి సమాజానికి ఉపయోగపడాలని చెబుతూ తెలుగు అధ్యాపకుడు బాలరాజు ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది రఘు రామయ్య, శ్రీరాములు, జగన్మోహన్ మురళితదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ..

## డ్రైవర్లకు అవగాహన కల్పించిన నాగార్జున రెడ్డి.

..నియమాలే రక్షణ కవచం, రోడ్డు సేఫ్టీపై శిక్షణ

..నంద్యాల వెహికల్ ఫిట్నెస్ శివ శంకర్ ఎంటర్ప్రైజెస్‌లో రోడ్డు సేఫ్టీ మాసోత్సవాల శిక్షణ కార్యక్రమం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:** నంద్యాల పట్టణ శివారులోని శివ శంకర్ ఎంటర్ప్రైజెస్‌లో రోడ్డు సేఫ్టీ మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధినేత, ఆడిటర్ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్లు, సిబ్బందికి రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాలను నివారించే మార్గాలపై ఆయన స్పష్టంగా అవగాహన కల్పించారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వల్ల కలిగే నష్టాలను వివరించి, భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీకి సంబంధించిన శిక్షణ గైడ్‌లైన్స్‌ను అందిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రైవర్లు, సిబ్బంది పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:** నంద్యాల పట్టణం ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గుండె సమస్యతో బాధపడుతూ ఇండస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ బాషా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్ వెళ్లి పరామర్శించారు.అలాగే డాక్టర్ క్రాంతి చైతన్య తో మాట్లాడి శ్రీనివాసులు కు మంచి వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కోరారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

# గోస్పాడు గ్రామంలో నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి.ఫయాజ్.






**ఆంధ్ర ప్రగతి గోస్పాడు జనవరి 31:** నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని గోస్పాడు గ్రామంలో పరదేశి బాలన్న గారికి నూతనంగా మంజూరైన రేషన్ షాప్‌ను టీడీపీ యువ నాయకులు ఫయాజ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. పేదలకు నిత్యావసర సరుకులు సకాలంలో, పారదర్శకంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, రేషన్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఈ రేషన్ షాప్ ఉపయోగపడుతుందని తెలిపారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రేషన్ వాహనాలతో పేరిట ప్రజలకు రేషన్ సరుకులను దూరం చేస్తే కూటమి ప్రభుత్వం రేషన్ షాపులను ఎల్లవేళలా తెరిచి ఉంచడంతో ప్రజలు తమకు వీలైన సమయంలో సరుకులు పొందవచ్చున్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం ఇంచార్జ్ కాటంరెడ్డి తులసి రెడ్డి,శీలం భాస్కర్ రెడ్డి, క్రిష్ణాపురం బాలిశ్వర్ రెడ్డి,చిల్లంకూరు శ్రీనివాస రెడ్డి,గోస్పాడు బీసీ నాయకులు ఫరూక్ హుస్సేన్,10వ క్లస్టర్ డి మనోజ్,పండ్లపురం చిన్న హుస్సేనయ్య,డీలర్ అన్నపురెడ్డి విజయ్,జిల్లెల్ల సదాశివా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చింతకుంట శ్రీనివాస రెడ్డి,పసురపాడు రమేష్, నెహ్రూనగర్ రమణారెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన

## 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:** నంద్యాల నియోజకవర్గంలో శనివారం నాడు రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ ఎండి .ఫరుక్ వారి కుమారులు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, టిడిపి యువ నాయకులు ఫయాజ్ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 38 వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఇంచార్జ్ టిడిపి సీనియర్ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల



మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు. వై.యస్.ఆర్ నగర్ లో భర్త చనిపోతే ఒక్క నెలలోనే భార్య బలగొల్ల ఎల్లమ్మ కు కొత్త పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.1వ తేదీన ఆదివారం కావడం వలన 31వ తేదీన అనగా ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేయడం ఈ ఘనత కేవలం ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడు కు మరియు టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి అవ్వ తాతలకు,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కె దక్కుతుంది అని తెలియజేశారు.అనంత ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సౌభాగ్యవతి,హిమామ్ హుస్సేన్, తదితర 38 వార్డు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్స్ ఆవిష్కరించిన మంత్రి ఫరూక్.

**చదరంగానికి బాలలలో ప్రాచుర్యం పెరిగింది: మంత్రి ఫరూక్.**

**నంద్యాలలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో టోర్నమెంట్.-నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో.**

**వేదిక: రామకృష్ణ పి.జి.కాలేజ్ ప్రాంగణం. -3 లక్షల రూపాయల నగదు బహుమతులు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:** ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్,ఆంధ్ర చెస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో నంద్యాల ఎస్.బి.ఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీ వివరాలతో కూడిన పోస్టర్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ నంద్యాలలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చదరంగం క్రీడ పట్ల బాలలలో ఇటీవల ఆసక్తి పెరిగిందని అన్నారు.నంద్యాలలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ఫీడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం చదరంగం క్రీడ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు,తృతీయ బహుమతి 15 వేల రూపాయలు కలిపి మొత్తం మూడు లక్షల రూపాయల నగదు బహుమతులతో పాటు వివిధ విభాగాలలో విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు పాల్గొనదలచిన క్రీడాకారులు www.apchess.org లో పేర్లు నమోదు చేసుకోవల్సి ఉంటుందని, అంతర్జాతీయ ఫిడే రేటింగ్ మెరుగుపరచుకోవడానికి, రేటింగ్ లేని క్రీడాకారులు కొత్తగా రేటింగ్ తెచ్చుకోవడానికి ఈ టోర్నమెంట్ ఉపకరిస్తుందని అన్నారు. ఈ సదవకాశాన్ని చెస్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం కలిగి ఉండాలని,సభ్యత్వం ఉన్నవారు 2025-26 వ సంవత్సరానికి సభ్యత్వం రెన్యువల్ చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.కొత్తగా ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం చేసుకోవాలనుకునే వారు బాలాజీ కాంప్లెక్స్ లోని కళారాధన కార్యాలయం పై అంతస్తులు ఉన్న చెస్ అకాడమీలో సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల మధ్యలో సంప్రదించాలని సూచించారు.

ఇతర వివరాలను 9010451585 ఫోన్ నెంబర్ లో తెలుసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ ఉపాధ్యక్షులు జనార్ధన రెడ్డి పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ.

**గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు. -రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల / గోస్పాడు, జనవరి 31:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ రకాల పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా తో కలిసి మంత్రి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీననే వివిధ కేటగిరీల కింద పెన్షన్ల మొత్తాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తోందని అన్నారు. ఒకటో తేది ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు దినమైతే, ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర వర్గాలకు నెలకు రూ.4,000, రూ.6,000, రూ.10,000 చొప్పున పెన్షన్లు నిరంతరాయంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. జిల్లెల్ల గ్రామంలో తాగునీటి సమస్య, చెరువు పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రజకులు ఇబ్బంది పడకుండా చెరువుకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే రోడ్ల విస్తరణలో భాగంగా నిర్మాణాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించడంతో పాటు నష్ట పరిహారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ పెద్దలను కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, చెరువుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల ద్వారా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:**
గాంధీ కుష్టు వ్యాధి నిర్మూలన చేసిన సేవలను స్మరించుకుంటూ జనవరి 30వ తేదీ ఆయన వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి వ్యతిరేక నిర్మూలన దినోత్సవం ను జరుపబడుతున్న సందర్భంగా బాగున్నాడు ఎం సి హెచ్ సమావేశంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీవీ అధికారి డా" ఎం.శారదాబాయి మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీవీ అధికారి ఎం శారదాబాయి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అన్ని పీహెచ్సీ మరియు యు పి హెచ్ సిల మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. అదేవిధంగా జనవరి 30 2026 సంవత్సరం నుండి మార్చి 13వ తేదీ వరకు అనగా 15 రోజులపాటు ఆరోగ్యశాఖ అధికారులచే కుష్టి వ్యాధి నిర్మూలనపై వైద్య ఆరోగ్య సిబ్బంది చేత స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం ను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 15 రోజులపాటు కుష్టి వ్యాధి నిర్మూలన పై ప్రజలకు మరియు స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించి నిర్మలకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. ప్రతి గ్రామము వాడలేదు గ్రామసభ ఏర్పాటు చేసి లైస్ డిపార్ట్మెంట్ ను కలుపుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధి నిర్మూలన సమస్య లక్ష్యాలను తెలియజేసి జిల్లా కలెక్టర్ సందేశమును చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించాలని కోరారు. సంవత్సరం వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడం,



కుష్టివాది వారిని పడిన ఏ ఒక్కరిని వెనుకబడకుండా కాపాడుకుందామని, ప్రతిజ్ఞ చేయించారు. 2027 వ సంవత్సరానికి లెప్రసి ఫ్రీ ఇండియాగా మారుద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డి ఐ ఓ సుదర్శన్ బాబు, ఎఫ్ ఎఫ్టిపి కోఆర్డినేటర్ డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్, డిఎన్ఎమ్ఓ డాక్టర్ శ్రీమతి తేజస్విని, డిపిఎం వెంకటరమణ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్ 1 లో ఎంపిడిఓ గా ఎంపికైన నంద్యాల వాసి చెందిన మౌనిక.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏపీపిఎస్సీ గ్రూప్ 1 ఫలితాలలో 87 మంది రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక కాగా, అందులో నంద్యాల ఎన్జీవో కాలనీ కి చెందిన మౌనిక ఎంపిడిఓ ఉద్యోగానికి ఎంపికయ్యారు. మౌనిక దివంగత ప్రముఖ వైద్యులు డాక్టర్ తిప్పారెడ్డి మనవరాలు. మౌనిక ఎంపికైన విషయం ఆమె తల్లి తండ్రులు లక్ష్మీ మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి పాత్రికేయులకు తెలిపారు. మౌనిక స్థానిక గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి వరకు, రావూస్ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి కంచి ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించింది. క్రీడలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడ లో ఐదు సార్లు స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్నది. కొంత కాలం పోస్టల్ శాఖలో పని చేసి తదుపరి మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ శాఖలో బెంగళూరు లో పని చేస్తూ ఏపీపిఎస్సీ పరీక్షలకు సిద్ధం కావడం జరిగింది. ఈ పరీక్షలో విజేతగా నిలవడానికి బెంగళూరు లో బ్యాంక్ ఆఫ్ బరోడా లో మేనేజర్ గా పనిచేస్తున్న తన భర్త కృష్ణ కాంత రెడ్డి, తల్లి తండ్రులు లక్ష్మీ మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి ల ప్రోత్సాహం కారణమని మౌనిక తెలిపారు. పోటీ పరీక్షలకు వెళ్లాలనుకునే వారు ప్రణాళిక బద్ధంగా, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమ శిక్షణ తో పట్టుదల తో కృషి చేస్తే తప్పక అనుకున్న ఫలితాలు సాధించ గలరని అన్నారు. ఈ సందర్భంగా మౌనిక ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు తదితరులు అభినందించారు.

# ఆంబోతు లాగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు.

**అంబటి వ్యాఖ్యలు క్షమించరానివి.**

**సంఘవిద్రోహ శక్తిగా రాంబాబు వ్యవహరిస్తున్నాడు.**

**అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ సీరియస్ గా వ్యవహరించాలి.**

**నిప్పులు చెరిగిన రాష్ట్ర న్యాయ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై దుర్మార్గపు, అసభ్య పదజాలంతో బహిరంగంగా మాట్లాడిన అంబటి రాంబాబు ఆంబోతు లాగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు క్షమించరానివని మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాలలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమేనంటూ సిట్ నివేదిక స్పష్టం చేయడంతో వైసిపి నాయకుల్లో వణుకు ప్రారంభమైందని ధ్వజమెత్తారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దౌర్జన్యంగా వాటిని తీసి వేయడానికి వచ్చిన రాంబాబు , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో మాట్లాడడం దారుణమని అన్నారు. చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలం, దుర్మార్గపు మాటలతో అంబటి రాంబాబు మాట్లాడి సంఘవిద్రోహ శక్తిగా తయారయ్యాడని మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మంత్రిగా పని చేసిన వ్యక్తి బహిరంగంగా ఎలా మాట్లాడాలి అన్న విషయాన్ని పక్కన పెట్టి చంద్రబాబు కుటుంబం గురించి దారుణంగా మాట్లాడడం నీచాతి నీచమని మంత్రి అన్నారు. వైసీపీ నాయకులకు చట్టసభల్లో కూడా ఇలాగే బూతులతో మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. మంత్రిగా, శాసనమండలి చైర్మన్ గా, ఎంతో సీనియర్ గా ఉన్న తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో జోగి రమేష్ ఇదేవిధంగా మాట్లాడిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. జోగి రమేష్ మాట్లాడిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలను తీసివేయాలని అప్పట్లోనే శాసనమండలి ప్రివిలైజ్ కమిటీని తాను కోరినప్పటికీ రికార్డుల నుంచి తీసివేయలేదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికి కూడా అప్పట్లో తనపై జోగి రమేష్ చేసిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలు శాసనమండలి రికార్డుల్లో ఉన్నాయని మంత్రి ఫరూక్ అన్నారు.రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు గురించి అంబటి రాంబాబు ఆంబోతు లాగా మాట్లాడడంపై రాష్ట్ర ప్రజలందరూ వైసిపి తోపాటు, ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చూసి అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు పై తక్షణమే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు, జైలుకు పంపాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యల వ్యవహారాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్ గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబును వదిలేస్తే ఆ పార్టీ నాయకులు మరింత రెచ్చిపోతారని అన్నారు.వైసిపి నాయకులు దుర్మార్గంగా అసభ్యంగా, మాట్లాడుతుంటే ఆ పార్టీ నాయకుడు జగన్ నవ్వుతూ ఆనందపడుతుంటాడని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. తక్షణమే అంబటి రాంబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో వసతి గృహ నిర్మాణమునకు 6 లక్షలు విరాళం..!

**..ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ. -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం/ఎస్.కొత్తూరు జనవరి 31:**
పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మించు చున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు భక్తులు శనివారం రూ॥ 6 లక్షలు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. స్థానిక కొత్తూరు గ్రామానికి చెందిన కీ"శే" శిరసాని వెంకట్రామిరెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని శిరసాని మల్లేశ్వరమ్మ కుమారుడు శిరసాని సుబ్బారెడ్డి ఒక లక్ష రూపాయలు, నంద్యాల మండలం ఊడుమలుపూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లెల శివారెడ్డి ధర్మపత్ని మల్లెల కళావతమ్మ కుటుంబ సభ్యులు 5 లక్షల రూపాయలు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**

**వాహనాల్లో అధిక లోడింగ్‌కు తావులేదు.**


**37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**

**డ్రైవర్లు ప్రమాదం జరగక ముందే అప్రమత్తంగా ఉండాలి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 31:**
వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. వాహనాలలో అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, దీనిపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్ & బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, చాపిరేవుల టోల్ ప్లాజా అధికారులు, లారీ మరియు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు నిలిపి మాట్లాడాలని, డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ మాట్లాడడం పెద్ద తప్పిదమని హెచ్చరించారు. ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడినట్లేనని, డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో వాహనాలు నడపాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా రవాణా శాఖ అధికారులు జిల్లాలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ గుర్తించి, మన ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టం చేశారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్నందున అక్కడ బస్సుల నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటంకన్నా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, చాలావరకు ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమవుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ సమయంలో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వాహనాలు నడిపే డ్రైవర్లు పగలు సరిపడ విశ్రాంతి తీసుకొని, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనం నడపకముందు వాహన ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. బ్యాటరీలలో మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, డ్రైవర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. బస్సులు, టాక్సీలు, ఆటోలు తదితర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించని వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఏడాది 2026లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదాల్లో కాళ్లు, చేతులు విరిగి జీవితాంతం నరకప్రాయమైన జీవితం గడపాల్సి వచ్చే పరిస్థితులు ఉంటాయని, ప్రతి డ్రైవర్ తన కుటుంబం – భార్య, పిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకొని జాగ్రత్తగా వాహనం నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ, రోడ్డు ప్రమాదంలో తన తల్లిదండ్రులను కోల్పోయిన బాధ తనకు ఇప్పటికీ వెంటాడుతుందని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతాయని, అటువంటి విషాదాలు మరెవరికీ ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ హెచ్చరికలు చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించి అమాయకుల ప్రాణాలను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ మరియు ఆటో డ్రైవర్ల కోసం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 1 ఫిబ్రవరి 2026





# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడమే మా లక్ష్యం..!








**ఆంధ్ర ప్రగతి కొట్కూరు జనవరి 31:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుతో కలిసి నందికొట్కూరు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా పట్టణంలో రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ నాయకులను సమావేశ స్థలానికి తీసుకువచ్చారు. ర్యాలీ సందర్భంగా పార్టీ నినాదాలతో పట్టణం మార్మోగింది. అనంతరం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు మాట్లాడారు. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతర సంబంధం ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ముందుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రతి వార్డు, ప్రతి కాలనీలో పార్టీని మరింత బలపర్చడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి కీలకమని అన్నారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. మహిళలు, యువత రాజకీయాల్లో ముందుకు రావడం పార్టీకి బలంగా మారుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధిని తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన మహిళా నాయకురాలు, పలువురు యువత నాయకులు పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర, జిల్లా నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సేవలో ముందుండి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట.

**అర్జీదారుల సౌకర్యార్థం నూతన వసతులు.**

**నంద్యాల కలెక్టరేట్‌లో నూతన 'రెవెన్యూ క్లినిక్' మరియు సేవా కౌంటర్ల ప్రారంభం.**

**అర్జీదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 31:**
జిల్లాలో ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, సులభంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన రెవెన్యూ క్లినిక్ మరియు సేవా కౌంటర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ల ప్రారంభ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో నూతన షెడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు కనీస వసతులు కల్పించడం జిల్లా పరిపాలన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నూతన కౌంటర్ల ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా మారుతుందని, అలాగే సమస్యల పరిష్కారానికి కావాల్సిన సమయం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు మరియు దివ్యాంగులు వ్యయ ప్రయాసలు లేకుండా తమ సమస్యలను త్వరగా విన్నవించుకునేలా ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ నూతన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విభాగాలు.
దివ్యాంగులు మరియు పింఛన్ సమస్యల సహాయ కేంద్రం: వృద్ధులు, శారీరక ఇబ్బందులు ఉన్న దివ్యాంగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా తమ సమస్యలను త్వరితగతిన నమోదు చేసుకునేలా ప్రత్యేక కౌంటర్.
రెవెన్యూ క్లినిక్ : భూ సంబంధిత అంశాలు సహా ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం.
రెవెన్యూ అర్జీల నమోదు & పరిష్కార కేంద్రాలు: రెవెన్యూ అర్జీలను స్వీకరించడం, వాటి ప్రస్తుత స్థితిని తెలియజేయడం కోసం వేర్వేరు కౌంటర్లు.
ఇతర అర్జీల నమోదు కేంద్రం: రెవెన్యూయేతర సాధారణ సమస్యలపై వచ్చే అర్జీల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్.
విశ్రాంతి మరియు వేచి ఉండే స్థలం: అర్జీదారులు తమ వంతు వచ్చే వరకు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసిన విశాలమైన వెయిటింగ్ హాల్.
అన్నదాన షెడ్: మధ్యాహ్న సమయంలో అర్జీదారులు ఆకలితో ఇబ్బంది పడకుండా భోజన సదుపాయం కల్పించేందుకు ప్రత్యేకంగా నిర్మించిన షెడ్.
ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత ప్రజాభిముఖంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భారతీయ ఇతిహాసాలు వెలుగుదివ్వెలు.

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఆంధ్రప్రగతి బనగానపల్లె జనవరి 31:**
భారతీయ ఇతిహాసాలు వెలుగుదివ్వెలని, మానవ జాతి ఉన్నంతవరకు అవి సమాజం ఎలా నడుచుకోవాలో, ఎలా నడుచుకుంటే మనిషి గొప్ప వారవుతారు, అనే విషయాలు సమాజానికి నేర్పుతూనే ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బనగానపల్లె మండలం, చెరువు పల్లె గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఇందులో భాగంగా మూడు రోజులు జయదేవానందచే స్వామి ధార్మిక ప్రవచనాలు, నాలుగు రోజులు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ గ్రామీణ బ్యాంకు విశ్రాంత అధికారి మరియు ఆలయ ధర్మకర్త కె. పెద్దమోహన్ రెడ్డి, రామిరెడ్డి, చిన్న ఆదిరెడ్డి, మాజీ సర్పంచులు యం.జయమ్మ, లక్ష్మీ మద్దిలేటి, చిన్న పుల్లారెడ్డి, ఎస్.నగేశ్, హార్మోనిష్టు కె.ప్రసాద్, తబలిష్టు జె. మహేశ్, మద్దిలేటి, శేఖర్, పెద్ద తిమ్మయ్య, మిద్దె భూపాల్, కె. జయమ్మ, యం. లక్ష్మీదేవి, ఎస్. కాంతమ్మ, కె. లక్ష్మీదేవి, భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ చైర్మన్లు ప్రమాణ స్వీకారం.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జనవరి 31:**
సిరివెళ్ల కోటపాడు మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాలకు సంబంధించిన ఆలయ చైర్మన్ ల నియామకం ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగింది. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీమతి కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి ఎక్స్ ఆఫీసులో మెంబర్గా శ్రీ పి. శ్రీనివాసచార్యులు ధర్మకర్తలుగా కల్లూరి అలేఖ్య, చిలకల శ్రీదేవి, బోయ శివపార్వతి, చాకరజాముల సుబ్బయ్య, ఎర్రగుడి నాగేశ్వరమ్మ , కేడం వెంకటలక్ష్మమ్మ . శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ గా బోయ మారినాయుడు, కో అప్షన్ మెంబర్ గా తంబళ్ల శివప్రసాద్, ధర్మకర్తలుగా మల్లు పృథ్వి రాజ్ కుమార్ రెడ్డి, మల్లెల మల్లేశ్వరమ్మ,జి రెడ్డి చిన్న సుబ్బారెడ్డి, చాకరజావేముల వెంకటరమణ, చిలుకల లత, రాగిపోగుల ఓబులమ్మ. తదితర ఆలయాలకు సంబంధించిన చైర్మన్ లతో ధర్మకర్తలతో దేవాలయ ఇన్స్పెక్టర్ మరియు గ్రూప్ దేవాలయాల ఈఓ ప్రమాణ స్వీకారం చేపించి వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ చేతుల మీదుగా నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి మరియు మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో నియామక పత్రాలను ధర్మకర్తల మండలికి అందజేశారు, ముందుగా మంగళ వాయిద్యాలు, బంతిపూల వర్షం మధ్య స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి శేష ఓబులరెడ్డి చింతకుంట్ల బూసిరెడ్డి ప్రస్తుతం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన శకుంతలమ్మ మారినాయుడు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రూప్ దేవాలయాల ఈవో మరియు ఇన్స్పెక్టర్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మను మారి నాయుడులను స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నేడు పాలకమండలి చైర్మన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని ఆలయాల పవిత్రతను ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆలయ చైర్మన్ శకుంతలమ్మను పెద్ద సంఖ్యలో మానవులు తరలివచ్చి పూలమాలలు పట్టు శాలువాలు కప్పి సన్మానం చేశారు. మారి నాయుడును సైతం భారీ సంఖ్యలో పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యుల వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖులు మరియు నీటి సంఘం చైర్మన్ సూర్య రామా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి, సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి,డి మురళి తదితరులు పాల్గొన్నారు. రెండు దేవాలయాల ధర్మకర్తలిమండలి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసిపోయింది.